


www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శుక్రవారం ఫిబ్రవరి 09 ,2024**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - హేమంత ఋతువుపుష్య మాసం - బహళ పక్షంతిథి:చతుర్దశి ఉ7.48 వరకు తదుపరి అమావాస్య తె5.42 వరకువారం:శుక్రవారం (భృగువాసరే) నక్షత్రం:శ్రవణం రా12.31 వరకు యోగం:వ్యతీపాతం రా8.03 వరకుకరణం:శకుని ఉ7.48 వరకు తదుపరి చతుష్పాత్ రా6.45 వరకు ఆ తదుపరి నాగవం తె5.42 వరకువర్జ్యం:ఉ.శే.వ7.07వరకు మరల తె4.16 - 5.46దుర్ముహూర్తము:ఉ8.50 - 9.36 మ12.37 - 1.22అమృతకాలం:మ2.40 - 4.11 రాహుకాలం:ఉ10.30 - 12.00యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 137 వైఎస్ఆర్/కడప శుక్రవారం 09 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 137 YSR/KADAPA Friday 09 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# పార్లమెంట్ వేదికగా వైట్ పేపర్- బ్లాక్ పేపర్ ఫైట్..!

దిల్లీ: ఫిబ్రవరి 08 (తరణం బ్యూరో)తన పదేళ్ల పాలనపై కేంద్రంలోని అధికార భాజపా గురువారం 'వైట్‌పేపర్'ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుండగా.. కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్'తో కౌంటర్ ఇవ్వనుంది.ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఈ శ్వేతపత్రాన్ని సమర్పిస్తామని వెల్లడించారు. 2014 ముందు వరకు, ఆ తర్వాత దేశ ఆర్థిక పరిస్థితి మధ్య తేడాను వెల్లడించే ఉద్దేశంతో దానిని పార్లమెంట్ )లో ఉభయ సభల ముందు ఉంచుతామన్నారు. దాని ద్వారా గత పాలనలో లోపాలను ఎత్తిచూపడమే తమ లక్ష్యమని చెప్పారు. ఆర్థిక వ్యవహారాలపై స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, భాజపా నేత జయంత్ సిన్హా బుధవారం మాట్లాడుతూ.. 'యూపీఏ కాలంలో ఐదు బలహీన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా ఉండేది. వృద్ధి రేటు నెమ్మదించి 5 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం 10 శాతానికి పెరిగింది. బ్యాంకుల ఎన్‌పీఏలు 10 శాతానికి ఎగబాకాయి. ఆ సమస్యలను ఎలా పరిష్కరించామో శ్వేతపత్రంలో స్పష్టత ఇవ్వనున్నాం' అని వెల్లడించారు. దీనికి సమాధానంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బ్లాక్ పేపర్‌ను తీసుకురానున్నట్లు సమాచారం. అలాగే బుధవారం పార్లమెంట్ వేదికగా ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపై ఖర్గే విమర్శలు చేశారు. 'ఈ పదేళ్లపాటు మోదీ కాంగ్రెస్‌ను నిందిస్తూనే ఉ



న్నారు. ఇప్పటికీ ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆర్థిక అసమానతల గురించి మాట్లాడటం లేదు. అబద్ధాలు ప్రచారం చేయడమే మోదీ గ్యారంటీ' అని దుయ్యబట్టారు.

# మన్మోహన్ సింగ్‌పై ప్రధాని మోదీ ప్రసంశలు



ఢిల్లీ: ఫిబ్రవరి 08(తరణం బ్యూరో)మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రధాని మోదీ ప్రసంశలు కురిపించారు. వీల్ చైర్‌లో కూడా వచ్చి పనిచేశారని పేర్కొన్నారు. రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యుల వీడ్కోలు సందర్భంగా సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఓటింగ్ సమయంలో ట్రెజరీ బెంచ్ గెలుస్తుందని తెలిసినా.. మన్మోహన్ సింగ్ వీల్ చైర్‌లో వచ్చి ఓటేశారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. సభ్యుడు తన విధుల పట్ల అప్రమత్తంగా ఉంటాడనడానికి ఇదొక ఉదాహరణ అని కొనియాడారు.పదవీ విరమణ చేయనున్న రాజ్యసభ సభ్యులకు ఢిల్లీలోని చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ నివాసంలో గురువారం వీడ్కోలు ఇవ్వనున్నారు. ఈమేరకు ఇవాళ ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో రాజ్యసభ సభ్యులు గ్రూప్ ఫోటోలో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు చైర్మన్ నివాసంలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులకు వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొంటారు.

# అమిత్‌షాతో చంద్రబాబు భేటీ

## దాదాపు గంటపాటు మంతనాలు



న్యూఢిల్లీ ఫిబ్రవరి 08 (తరణం బ్యూరో) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బిజెపి పంచన తిరిగి చేరుతున్నారా..అనే ప్రశ్నకు అవుననే అనిపిస్తోంది చంద్రబాబునాయుడు బుధవారం ఢిల్లీ వెళ్లి బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. వీరు ఇరువురూ దాదాపు గంటసేపు మంతనాలు జరిపారు. ఏం చర్చించిందీ బయటకు రాలేదు. ఈ సమావేశంలో బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా కూడా పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపితో పొత్తు గురించే ఆయన అమిత్‌షాతో చర్చించినట్లు తెలిసింది. అంతకు ముందు ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు విమానాశ్రయం నుంచి నేరుగా అశోక రోడ్డులోని టిడిపి ఎంపి గల్లా జయదేవ్ నివాసానికి వెళ్లారు. అక్కడ టిడిపి ఎంపిలతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా వైసిపి అసంతృప్త ఎంపీలు రఘురామ కృష్ణరాజు, లావు శ్రీకృష్ణ దేవరాయలు కూడా చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ ఇద్దరు ఎంపిలు తమకు టికెట్ల కేటాయింపుపై ఆయనతో చర్చించినట్లు సమాచారం.2019 ఎన్నికలకు ముందు బిజెపితో చంద్రబాబు తెగతెంపులు చేసుకున్నారు. ఇక బిజెపితో ఎప్పటికీ కలవనని అప్పుడు చెప్పారు. 2019 ఎన్నికల్లో టిడిపి ఓడిపోయిన తరువాత బిజెపి పట్ల చంద్రబాబు నాయుడు మెతకగా వ్యవహరించనారంభించారు. పార్లమెంట్‌లో కీలకమైన బిల్లులు ఓటింగ్‌కు వచ్చినప్పుడు, రాష్ట్రపతి ఎన్నిక విషయంలోనూ బిజెపికి పూర్తి మద్దతు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో మళ్లీ బిజెపితో కలిసేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే బిజెపికి మిత్రపక్షంగా ఉన్న జనసేనతో తెలుగుదేశం పొత్తు కుదుర్చుకుంది. ఇప్పుడు బిజెపిని కూడా కలుపుకుని రాష్ట్రంలో సరికొత్త రాజకీయ సమీకరణలకు చంద్రబాబు తెరతీయనున్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో కూడా బిజెపితో దోస్తీ కట్టిన దాఖలాలు ఉన్నాయి. 1999 - 2004 మధ్య వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. ఆనాడు బిజెపి ప్రభుత్వంలో మంత్రి పదవులను కూడా చేపట్టింది. 2004 ఎన్నికల తరువాత బిజెపి యాంటీ మైనార్టీ వైఖరి వల్లే తమ పార్టీ ఓడిపోయిందని చంద్రబాబు చెప్పారు. బిజెపితో ఎన్నడూ కలవనని కూడా చెప్పారు. 2014లో ఎన్‌డిఎతో మళ్లీ చేతులు కలిపారు. విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ భాగస్వామిగా చేరింది. 2019 ఎన్నికలకు కొన్ని మాసాల ముందు ఎన్‌డిఎ నుంచి బయటకు వచ్చేశారు.

# కాశీ, అయోధ్య.. ఇక మథుర:

## యోగి



లఖ్నో: ఫిబ్రవరి 08(తరణం బ్యూరో)మథురలో చాలాకాలంగా వివాదాల్లో నలుగుతున్న మందిర్-మసీద్ వివాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. అక్కడ షాహీ ఈద్గా స్థానంలో కృష్ణునికి ఆలయం నిర్మించడంపై గట్టిగా దృష్టి సారిస్తామని సంకేతాలిచ్చారుకాశీ, అయోధ్య అనంతరం ఇప్పుడిక మథుర వంతు. అక్కడ మందిరం రూపుదిద్దుకోకుంటే కృష్ణుడు కూడా ఒప్పుకునే పరిస్థితి లేదు" అంటూ వ్యాఖ్యలు చేశారు.బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ ఇందుకు వేదికైంది. "కాశీ, అయోధ్య, మథుర విషయంలో మొండితనం, రాజకీయాలు కలగలిసి ఓటు బ్యాంకు రాజకీయాలుగా మారి పరిస్థితిని సంక్లిష్టంగా మార్చేశాయి" అంటూ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై విమర్శలు గుప్పించారు. మథురలో కృష్ణుని పురాతన ఆలయాన్ని కూల్చి మసీదు నిర్మించారన్న వివాదం ప్రస్తుతం కోర్టులో ఉన్న విషయం తెలిసిందే

# వైకాపా ఫేక్ పోస్టులను వదిలిపెట్టం:

## అచ్చెన్న

అమరావతి: ఫిబ్రవరి 08 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్‌కు వైకాపా ప్రభుత్వం రూపంలో పట్టిన శని, దరిద్రం నేటితో వదిలిపోతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.గత ఐదేళ్లుగా చేసిన ప్రతి చట్టమూ రాష్ట్ర వినాశనం కోసమేనని దుయ్యబట్టారు. నిరుద్యోగ సమస్య, మహిళల భద్రతపై తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. 'ఉపాధి లేక నిరుద్యోగుల ఆకలి కేకలు.. రక్షణ లేక మహిళల ఆర్తనాదాలు' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందని నిలదీశారు. ఏపీలోనే అత్యధిక నిరుద్యోగిత రేటు ఉందన్నారు. అనంతరం వారంతా అసెంబ్లీకి కాలినడకన బయలుదేరి వెళ్లారు.రాష్ట్రంలో నిరుద్యోగం, మహిళల భద్రత ప్రధాన సమస్యలుగా ఉన్నాయని అచ్చెన్న పేర్కొన్నారు. 27 వేల ఖాళీలతో మెగా డీఎస్సీ ఇస్తామని యువతను మోసగించారని మండిపడ్డారు. కౌరవ సభను మళ్లీ గౌరవ సభగా మారుస్తామని చెప్పారు. శాసనసభను సైతం 5 ఏళ్లుగా వైకాపా కార్యాలయంలా నడిపారని విమర్శించారు.తెదేపాకు ఆ అవసరం లేదు.. భాజపా కాళ్లపై పడటం, మొక్కడం వైకాపా సంస్కృతే అని.. తెలుగుదేశానికి ఆ అవసరం లేదని అచ్చెన్నాయుడు అన్నారు. అనేక కేసుల్లో ఏ1 ముద్దాయిగా జగనే అలా చేస్తారంటూ దుయ్యబట్టారు. వైకాపా ఫేక్ పోస్టులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు మేరకే




తమ అధినేత చంద్రబాబు దిల్లీ వెళ్లారని తెలిపారు. అక్కడి పరిణామాలపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా.. అది రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని చెప్పారు.

# ఢిల్లీకి సీఎం జగన్



తాడేపల్లి: ఫిబ్రవరి 08 (తరణం బ్యూరో)ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈరోజు సాయంత్రం సీఎం జగన్ ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు.కాగా, ఢిల్లీ పర్యటనలో భాగంగా రేపు(శుక్రవారం) ఉదయం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం జగన్ భేటీ కానున్నారు. ఇక, ప్రధాని మోదీతో భేటీలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్ చర్చించనున్నారు

# పిటిఐ లకు వేతనం పెంపుపై హర్షం

సిద్ధవటం ఫిబ్రవరి 8(తరణం విలేఖరి) సమగ్ర శిక్షా అభియాన్ తరపున ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నా పార్ట్ టైమ్ ఉపాధ్యాయులకు 23% వేతనం పెంచడం హర్షనీయమని పిటిఐ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హాజీ , కోశాధికారి బద్వేల్ చిన్న వెంకటయ్య ప్రధాన కార్యదర్శి ఓబ్బన్న తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ వేతనం పెంపునకు ఎమ్మెల్సీ లు రామచంద్రారెడ్డి, కల్పలాతారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి చాలా కృషి చేశారని వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వేతనం పెంచిన రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ కు, ఎస్పీడి శ్రీనివాస్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వై.ఎస్ షర్మిల భద్రత పెంపు

## జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్




కడప ఫిబ్రవరి 8 (తరణం క్రైమ్ రిపోర్టర్) పి.సి.సి అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల అభ్యర్థన మేరకు రాష్ట్ర డి.జి.పి ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ వన్ గన్ మెన్ సెక్యూరిటీ నుండి టూ ప్లస్ టూ గా పెంచడం జరిగిందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధనల(స్కేల్) మేరకు భద్రతా కల్పించడం జరిగిందని ఎస్.పి వివరించారు. ఎవరైనా వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, వారికి గన్ మెన్లను కేటాయించమని ఇంటెలిజెన్స్ విభాగం ఇచ్చేసిఫారసు(సెక్యూరిటీ రివ్యూ కమిటీ) నివేదిక మేరకు గన్ మెన్లనుకేటాయించడం జరుగుతుందని జిల్లా ఎస్.పి వివరించారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాస్ పరీక్ష విజయవంతం





రాయచోటి ఫిబ్రవరి 08 తరణం ప్రతినిధి రాయచోటి పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో పదవ తరగతి నమూనా పరీక్ష నేడు స్థానిక బాలికల స్కూల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి యు. టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోవడానికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కార్యక్రమానికి అభినందిస్తున్నాం అన్నారు. విద్యార్థులు అందరూ సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులందరూ కూడా పరీక్షల సమయంలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త తీసుకోవాలని బయట తిండి పదార్థాలు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థులు పట్టుదల శ్రద్ధతో వారి పరీక్షలన్నీ కూడా విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హరి గణేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థి,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఓటు హక్కు వినియోగించుకోవాలి.

## మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత నాదెళ్ళ అరుణ్ తేజ.



మదనపల్లె ఫిబ్రవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రతి విద్యార్థి ఓటు హక్కు ను వినియోగించుకోవాలని మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాదెళ్ళ అరుణ్ తేజ కోరారు. గురువారం నాదెళ్ళ అరుణ్ తేజ ఆద్వర్యంలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల నందు మన ఓటు మన భవిష్యత్తు అని మై ఫస్ట్ ఓటు ఫర్ సీబీయన్ అని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ తేజ మాట్లాడుతూ రానున్న రెండు నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొత్త గా ఓటు హక్కు పొందిన విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఓటు ను టిడిపి కి వేయాలని పిలుపు నిచ్చారు. విద్యార్థి యువత భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. కావున ఓటు హక్కు ద్వారా నే వారి భవిష్యత్తు కు బాటలు వేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ఎస్ఎఫ్ రమేష్, ప్రణయ్ రాయల్, విజయమ్మ, ఉష , సిద్ధు, తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# పిట్ట కథలా..బుగ్గన బడ్జెట్, అంతా అంకెల గారడి

## - బుద్ధ నాగ జగదీష్ ఆక్షేపన




(అనకాపల్లి.ఫిబ్రవరి08, తరణం ప్రతినిధి)బుగ్గన బడ్జెట్ అంతా అంచనాల కొండంత ఖర్చులు పిసరంత మాదిరిగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఘాటుగా విమర్శలు చేశారు.13 వేల కోట్ల రెవెన్యూ లోటును 44 వేల కోట్లకు,35 వేల కోట్ల ద్రవ్య లోటు 60 వేల కోట్లకు పెంచిన ఘనత పిట్ట కథల ఘనత బుగ్గన దేనని,పన్నుల బాదుడుతప్ప బడ్జెట్లో కొత్త అంశాలు ఏమీ లేవని,ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పులు 11.58 లక్షల కోట్లకు చేరుకుందని, వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పులు రెట్టింపు అయినవని, ఏపీ అప్పులు 2019లో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న అప్పుల కంటే నాలుగు రెట్ల అప్పులు పెరిగాయని,ప్రజల నుండి పన్నుల రూపంలో బాదుడే బాదుడు జరగబోతుందని స్పష్టంగా కనపడుతుందని నాగ జగదీష్ అన్నారు.వైసిపి హయాంలో తీసుకొచ్చిన ప్రతి స్కీము ఓ స్కామ్ గా మారిందని,ధరల పెంపు పన్నుల భారం,రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచారని, విద్యుత్ చార్జీలు వడ్డనలో ఎక్కడ రాజీ పడనీ వైసీపీ సర్కార్,నాడు నేడు పేరుతో స్కూల్ కి రంగులు వేసి మూడు వేల కోట్లకు అవినీతికి పాల్పడ్డారని,మద్యం మీద వచ్చిన ఆదాయంతో ప్రభుత్వం నడుస్తుందని,ఆరోగ్యశ్రీ బడ్జెట్లో నిధులు అర కొర గా కేటాయించారని, నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్నారని వారి ఉసురు జగన్ రెడ్డికి తగలక మానదని, 35 లక్షల పొదుపు సంఘాలకు బడ్జెట్లో మొండి చేయి చూపారని,మహిళలను మరోసారి వంచించారని, నిరాశ నిస్పృహలకు గురిచేసారని, నేతన్నల నేస్తం పేరుతో నేతన్నల బ్రతుకులలో నిప్పులు,నూలు, రంగులు,ముదు సరుకులపై సబ్సిడీలు రద్దుచేసి వారికి తీరని అన్యాయం చేశారని, పేరుకే బీసీ సంక్షేమం,సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు దారి మళ్లించి, 30 పథకాలను రద్దు చేసిన ఘనత జగన్ రెడ్డి సర్కార్ దేనని నాగ జగదీష్ మండిపడ్డారు.పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు మాట్లాడుతూ 11వ పిఆర్సి అన్ని ఆభూత కల్పనలే తప్ప ఏ ఒక్క ఉద్యోగి పిఆర్సి ఏరియర్స్ గాని డి ఏ బకాయిలు గాని ఇవ్వకుండా వారిని నట్టేట ముంచారని, కాశీనాయుడుమండిపడ్డారు.

# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు జనమంలో జనసేన



రాజంపేట.ఫిబ్రవరి.8 (తరణం ప్రతినిధి)ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన0లో జనసేన కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని జనసేన పార్టీ నాయకులు సింగంశెట్టి నరేంద్ర అన్నారు. గురువారంరాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో రాజంపేట పట్టణంలో "జనంలో జనసేన" కార్యక్రమం అగ్రహారంలో నిర్వహించడం జరిగింది. జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర జనసైనికులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేసి అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సింగంశెట్టి నరేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే జనంలో జనసేన కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారున్నారు. రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ఆదేశాలతో అన్ని మండలాల్లో జన లొ జనసేన కార్యక్రమం నిర్వహించి జనసేన సిద్ధాంతాలను ఆశయాలను ప్రజలకు వివరించి చైతన్య పరచడం జరుగుతుందన్నారు. జనమ%శీ% లొ జనసేన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆదమరాజు శ్రీను, మన్నేరు శివ, జనసేన నాయకులు హరి, చల్లాసుధ, సుబ్రహ్మణ్యం, కిష్టయ్య, అఫ్రోజ్, అబ్బిగారి గోపాల్, మౌల, పివిఆర్ కుమార్, భీమినేని రమేష్, శంకరరాజు, అన్నమయ్య, రఘు, కళ్యాణ్, రమేష్, దినేష్, మునిరాజ్, గాజుల శ్రీహరి, వీరమహిళలు శివపార్వతి, మీనాక్షి, సుబ్బలక్ష్మి, లక్ష్మీ దేవి, రత్నమ్మ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అనిబిసెంట్ యూనివర్సిటీ విషయంలో అబద్ధాలు మానుకోవాలి.

## యూనివర్శిటీ హెూదా జీవో ఎక్కడని సూటి ప్రశ్న. టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్.




మదనపల్లె ఫిబ్రవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) అనిబిసెంట్ యూనివర్సిటీ విషయంలో అబద్ధాలు మానుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్ హితవు పలికారు. బిటి కళాశాల యూనివర్శిటీ హెూదా జీవో ఎక్కడని అధికార పార్టీ నేతలను సూటిగా ప్రశ్నించారు. గురువారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యలయం లో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ రాష్ట్ర కేబినెట్ మీటింగ్ లో బి.టి.కాలేజీ యూనివర్సిటీ చేశారని ప్రగల్భాలు పలకుతూ మదనపల్లె వైసిపి నాయకులు పాలాభిషేకం చేయడం ఎంత వరకు సమంజసమో వారికే ఎరుక అని ఆరోపించారు. రాష్ట్రంలో మూడు కాలేజీకి మాత్రమే యూనివర్సిటీ హెూదా ఇచ్చారని గుర్తు చేశారు.ఎన్నికల పబ్బం గడుపు కోవడం కోసం మాయ మాటలు చెబుతూ బిటి కళాశాల యూనివర్శిటీ పై మభ్య పెట్టాలని చుస్తున్నారని ఎద్దేవా చేశారు. వంద ఏళ్ళ కు పై బడిన చరిత్ర కలిగిన బీటి కళాశాల లో ఎందరో ప్రముఖులు చదువు కొని ఉన్నత పదవులను అలంకరించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే బీటి కళాశాల ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెబుతున్న విషయం లోను కేవలం 11.20 ఎకరాలు భూమి ని మాత్రమే తీసుకొని మిగిలిన భూమి ని విస్మరించడం జరిగిందన్నారు. మదనపల్లి లో జరిగిన అధికార పార్టీ బహిరంగ సమావేశం లో ఎంపీ చెప్పిన మాటల్లో నిజం ఉంటే నిజాయితీ గా జిఓ కాపీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాదెళ్ల అరుణ్ తేజ, ప్రణయ్ రాయల్, చిన్న రెడ్డెప్ప, శ్రీనివాసులు, గండి కోట గణేష్, రాజన్న లు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శికి ఘన సన్మానం



సిద్ధవటం ఫిబ్రవరి 8(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ఇటీవల వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమింపబడిన ఏకుల రాజేశ్వర్ రెడ్డిని గురువారం సాయంత్రం పెద్దపల్లి హరిజనవాడ వాసులు శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు నవరత్నాలు పేరిట అమ్మ ఒడి చేయూత,జగనన్న విద్యాదేవన జగనన్న గోరుముద్ద,ఆరోగ్య సురక్ష,నేతన్న నేస్తం,కాపు నేస్తం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపేట వేస్తుందన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు.తనకు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాజంపేట శాసనసభ్యుల మేడా మల్లికార్జున రెడ్డికి,జడ్పీ చైర్మన్ అమర్నాథరెడ్డికి, మండల ఇంచార్జ్ మేడా మధుసూదన రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాడే రమణ,డి.జగదీష్ నాయుడు,నాగిపోగు వెంకటయ్య, మహిళలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలి..

## కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు, ఫిబ్రవరి 8(తరణం బ్యూరో )త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్ధవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పొరపాటు జరిగిన తర్వాత సరిదిద్దుకోవడం కంటే ముందుగానే పూర్తిగా అర్థం చేసుకొని పొరపాట్లను జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధుల్లో అతి ప్రధానమైన బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని, వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు సరైన అవగాహన కలిగి ఉంటే కిందిస్థాయి ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారని, లేకుంటే పూర్తిస్థాయిలో పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించలేరన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకుని కిందిస్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. అందరూ కూడా భారత ఎన్నికల సంఘం అందించిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు.అనంతరం ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, నుడావిసి బాపిరెడ్డి పోలింగ్ విధులు, ఈవీఎంల పనితీరు, వినియోగం, వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన, బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల పేర్లకు




ఎదురుగా ఓటరు నొక్కే బ్లూ బటన్లు ముందస్తు పరిశీలన మొదలైన పోలింగ్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవీఎంలు అప్పగించాల్సిన రిసెప్షన్ సెంటర్ వరకు చేపట్టాల్సిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం చేసుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా సజావుగా పోలింగ్ నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో లవన్న, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వికాస్, విద్యాధరి, మధులత, మలోల, శీనా నాయక్, ప్రేమ్ కుమార్, నోడల్ అధికారులు కన్నమ నాయుడు, సాంబశివారెడ్డి, చందర్, సుస్మిత, సదారావు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కి సహకరించండి

- సమస్యలు పరిష్కరించుకోండి
- పూజ శివ యాదవ్



బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 08(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని పోలేరమ్మ గుడి సమీపంలో ఉన్న పోలేరమ్మ నగర్ నందు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గారిని గెలిపించాలని మండల టీడీపీ నాయకుడు పూజ శివ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడప గడప తిరుగుతూ ప్రజల వద్ద నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో రోడ్డు సమస్య, నీటి సమస్య, విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వీటిని పరిష్కరించడానికి పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడి నే

## పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట.ఫిబ్రవరి.8, (తరణం ప్రతినిధి)బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడినే అని అన్నమయ్య జిల్లా పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. గురువారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ అంచనాల కొండంత ఖర్చులు పిసరంత మాదిరిగా ఉందని ఘాటుగా విమర్శలు చేశారు.13 వేల కోట్ల రెవెన్యూ లోటును, 44 వేల కోట్లకు,35 వేల కోట్ల ద్రవ్య లోటు 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గన దేనని అన్నారు.పన్నుల బాదుడుతప్ప బడ్జెట్లో కొత్త అంశాలు ఏమీ లేవని,ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పులు 11.58 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పులు రెట్టింపు అయినాయని, ఏపీ అప్పులు 2019లో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న అప్పుల కంటే నాలుగు రెట్ల అప్పులు పెరిగాయని,ప్రజల నుండి పన్నుల రూపంలో బాదుడే బాదుడు జరగబోతుందని స్పష్టంగా కనపడుతుందన్నారు.వైసిపి హయాంలో తీసుకొచ్చిన ప్రతి స్కీము ఓ స్కామ్ గా మారిందని మండ్డి పడ్డారు,ధరల పెంపు పన్నుల భారం,రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచారని, విద్యుత్ చార్జీలు వడ్డనలో ఎక్కడ రాజీ పడనీ వైసీపీ సర్కార్,నాడు నేడు పేరుతో స్కూల్ కి రంగులు వేసి మూడు వేల కోట్లకు అవినీతికి పాల్పడ్డారనీ ప్రశ్నించారు. జగనన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధించడం దుర్మార్గ మైన చర్యన్నారు.మద్యం మీద వచ్చిన ఆదాయంతో ప్రభుత్వం నడుస్తుందని,ఆరోగ్యశ్రీ బడ్జెట్లో నిధులు అర కొర గా కేటాయించారని, నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్నారని వారి

ఉసురు జగన్ రెడ్డికి తగలడం జరుగుతుందన్నారు.35 లక్షల పొదుపు సంఘాలకు బడ్జెట్లో మొండి చేయి చూపారని,మహిళలను మరోసారి వంచించారని, నిరాశ నిస్పృహలకు గురిచేసారని, నేతన్నల నేస్తం పేరుతో నేతన్నల బ్రతుకులలో నిప్పులు పోసారన్నారు.నూలు, రంగులు,ముడి సరుకులపై సబ్సిడీలు రద్దుచేసి వారికి తీరని అన్యాయం చేశారన్నారు. పేరుకే బీసీ సంక్షేమం,సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు దారి మళ్లించి, 30 పథకాలను రద్దు చేసిన ఘనత జగన్ రెడ్డి సర్కార్ దేనని మండిపడ్డారు. 11వ పిఆర్సి అన్ని ఆభూత కల్పనలే తప్ప ఏ ఒక్క ఉద్యోగికి పిఆర్సి ఆరియర్స్ గాని, డి ఏ బకాయిలు గాని ఇవ్వకుండా వారిని నట్టేట ముంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదే అన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేయడం దారుణమన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలను ఐదు లక్షల నుంచి 3 లక్షలకు కుదించడం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇవే లాస్ట్ ఎన్నికలన్నారు. ఈ సమావేశాల తర్వాత వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉండే ఎమ్మెల్యేలు పక్కదారి పట్టడం తథ్యమన్నారు. ఎమ్మెల్యేలు అందరూ కూడా సమావేశాలలో ఏ పార్టీలోకి వెళ్లాలో అని గుసగుసలాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గన్నే సుబ్బ నరసయ్య, సతీష్ రాజు ,పరశురాం నాయుడు ,శివారెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాముని సన్నిధిలో నూతన డీఈవో



ఒంటిమిట్ట ఫిబ్రవరి 8 తరణం విలేఖరి ఆంధ్ర భద్రాద్రి గా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంను కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన అనురాధ దంపతులు గురువారం ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులను స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ కుమార్ లు సీతారామలక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు ఆలయ రంగ మంటపంలో శాలువా కప్పి ఆశీర్వదించారు. స్వామివారి ఆలయ విశిష్టతను వారికి ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు వివరించారు. కడప జిల్లా నూతన విద్యాశాఖ అధికారి ఆలయ శిల్ప సంపదను చూసి ఆశ్చర్యపోయారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు జి వెంకటసుబ్బయ్య, డి ప్రభాకర్, ఉపాధ్యాయులు పెంచలయ్య, మస్తాన్ బాబు, నరసయ్య, ఎల్లయ్య తదితర విద్యా సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసారు

## - కొణతాల వెంకటరావు

(అనకాపల్లి.ఫిబ్రవరి08, తరణం ప్రతినిధి)బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిట్టకథల మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాయ వనరులు సమీకరణను చూపించడంలో అస్పష్టత నెలకొందని కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటా నిధులు,సొంత పన్నులు, రుణాల వంటి వాటిపైనే ఎక్కువ ఆధారపడినట్టు బడ్జెట్ రూపకల్పన చేశారని అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. బడ్జెట్లో రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు భారీగా చూపించారని,గతంలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్ మొత్తాన్ని తక్కువ వృద్ధితో ప్రతిపాదించారని వెంకటరావు అన్నారు.2024-25 బడ్జెట్లో అంతా అంకెలు గారడీతో బడ్జెట్ ప్రతిపాదించారని,గత ఏడాది 2,79,279 కోట్ల తోను, ఈ ఏడాది స్వల్ప వృద్ధితో 2,86,389 కోట్లతో ప్రతిపాదించడం గమనార్హమని కేవలం రూ.7120 కోట్లతో మాత్రమే పెంచిందని, రాష్ట్ర పన్నుల ద్వారా ఈ ఏడాది రూ.95,756 కోట్లు వస్తుందని తేల్చగా ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష కోట్లు వస్తుందని బుగ్గన పేర్కొన్నారని వెంకటరావు అన్నారు,ఆదాయం మార్గాలు పెరగకపోవడంతో కొత్త ఏడాది కూడా రుణాలపైనే ఆధారపడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా బడ్జెట్ ఉందని,బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా 70 వేల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయం అని గత ఏడాది 63 వేల కోట్లు సమీకరించాలని నిర్ణయించుగా 69 వేల కోట్లు సేకరించినట్లు ప్రభుత్వం పేర్కొందని ఇప్పుడు 70 వేల కోట్లు బడ్జెట్లో ప్రతిపాదించరని, సంక్షేమమే తమ విధానం అంటూ చెబుతున్న ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో భారీ కోతలు విధించినట్లు



కనిపిస్తుందని 2023-24 ఆర్థిక సంవత్సరంలో 51,346 కోట్ల వరకు ప్రతిపాదించగా ఆ నిధులు దాదాపు ఖర్చు చేసినట్లు ఆర్థిక శాఖ చూపించిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 44,669 కోట్లతో కుదించారని,సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకొని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేసినప్పటికీ డొల్లతనం బయటపడిందని,వెంకటరావు అన్నారు. బడ్జెట్ అంతా అబూత కల్పనలతో అబద్దాలతో అంకెలు గారడీతో అంచనాలు కొండంత ఖర్చుల పిసరంత జగన్ రెడ్డి మాయలను ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారని,తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వెంకటరావు వ్యాఖ్యానించారు.విలేకరుల సమావేశంలో విల్లూరి రమణబాబు పీలా హరి మొల్లి రమణ దూలం ప్రసాద్ కర్రి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి తల్లిగీ దీని ఇజిమా కోసం రాజంపేట యం.పి సొంత నిధులతో ప్రత్యేక రైలు ఏర్పాటు.

## నేటి రాత్రి సిటియం నుండి బయలు దేరనున్న ప్రత్యేక రైలు.

## మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జి నిస్సార్ అహ్మద్.



మదనపల్లె ఫిబ్రవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :గుంటూరులో ఈనెల 10, 11 వ తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి తల్లిగీ దీని ఇజిమా కోసం రాజంపేట యం.పి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సొంత నిధులతో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగిందని మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జి నిస్సార్ అహ్మద్ ప్రకటించారు. గురువారం స్థానిక సొసైటీ కాలనీ లో ని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు సిటియం రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైలు గుంటూరుకు బయలు దేరుతుందన్నారు. ఇందు కోసం ఎంపీ 30 లక్షల రూపాయిలు రైల్వే శాఖ కు చెల్లించడం జరిగిందని స్పష్టం చేశారు. కావున ఈ అవకాశాన్ని ముస్లిం సోదరులంతా సద్విని యోగం చేసుకోవాలని కోరారు. దేశ వ్యాప్తంగా పాల్గొనే తల్లిగీ దీని ఇజిమా లో మదనపల్లి నియోజక వర్గం నుండి వెళ్ళడానికి రవాణా సౌకర్యం కల్పించాలని ఎంపీ ని కలసి మత పెద్దలు కోరగా అయన సానుకూలంగా స్పందించి ప్రత్యేకంగా ఉచితంగా రాక పోకలకు రైలు ఏర్పాటు చేశారన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. కావున మైనార్టీ ల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రాధాన్యత ఇస్తున్న ఎంపీ రానున్న ఎన్నికల్లో గెలవడానికి ప్రార్థన లు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహకారంతో పీలేరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఎంపీ పి.వి.మిథున్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తల్లిగీ దీని ఇజిమా కు వెళ్ళే వారి కోసం మదనపల్లి నియోజకవర్గం సిటియం రైల్వే స్టేషన్ నుండి ముస్లిం సోదరుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్పెషల్ ట్రైన్ 9వ తేది రాత్రి 10 గంటలకు మదనపల్లి రైల్వే స్టేషన్ నుండి బయలు దేరతుందన్నారు. ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఖలీల్, పీలేరు నాయకులు హబీబ్, మునిసిపల్ కౌన్సిలర్లు ఖాజా, రఫీ, ముబీనా సలీమ్, యస్.కరీముల్లా మరియు మత పెద్దలు పాల్గొన్నారు.

# నూతన డీఈఓ కు ఘన సన్మానం

ఒంటిమిట్ట ఫిబ్రవరి 8 తరణం విలేకరి కడప జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా అనురాధ గురువారం బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న రాఘవరెడ్డి కడప జిల్లా ఆర్ జెడిగా బాధ్యతలను చేపట్టారు. ఈ నేపథ్యంలో కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన అనురాధ దంపతులు గురువారంఒంటిమిట్ట కోదండ రామాలయంను దర్శించుకున్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న సంజీవరాయ స్వామికి నూతన డిఈఓ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని ఎస్ టి యు సంఘానికి చెందిన ఉపాధ్యాయులు కడప జిల్లా నూతన డీఈవో అనురాధ దంపతులకు సంజీవరాయణి ఆలయంలో శాలువా కప్పి పుష్ప మాలవేసి ఘనంగా సత్కరించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు జి వెంకటసుబ్బయ్య, డి ప్రభాకర్, ఎస్ టి యు ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు నరసయ్య, ఎస్ టి యు ఒంటిమిట్ట మండల మాజీ అధ్యక్షుడు పెంచలయ్య, ఎల్లయ్య తదితర ఎస్టియు నాయకులు పాల్గొన్నారు.

09.02_Thur-Tharanam 1-8.qxd 2/8/2024 7:55 PM Page 4



# విద్యాశాఖ ప్రొసీడింగ్ ఆర్డరును రద్దుచేయండి.

## ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డికి పూర్వ విద్యార్థుల వినతి.



మదనపల్లె ఫిబ్రవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె లో చారిత్రాత్మక ప్రభుత్వ బి.టి డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది జీతాల కొరకు ఉన్నత విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఉత్తర్వులు రద్దు చేయాలని ఆ కళాశాల పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు. అనర్హులను తొలగించి అర్హులైన వారి పేర్లతో కూడిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కోరుతూ ప్రిన్సిపాల్ ఆనంద్ రెడ్డికి గురువారం పూర్వ విద్యార్థులు, ఏ.ఐ.ఎస్.ఎఫ్, టి.ఎన్.ఎస్.ఎఫ్, రాయలసీమ విద్యార్థి సంఘాల జేపీసీ,బహుజన యువసేన, సిపిఐ, కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బి.టి.కళాశాలను స్వాదీనం చేసుకున్న జి.ఓలో అక్రమాలు, అవినీతి జరిగాయని ప్రభుత్వమే నాలుగు విచారణ కమిటీలను నియమిస్తే ఏ ఒక్క కమిటీ నివేదికలు పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నేరుగా అక్రమమార్గంలో వచ్చిన కొంతమంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలను విడుదల చేయించాలని 2024 ఫిబ్రవరి 6 వ తేదీన ఉన్నత అధికారులు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన ప్రొసీడింగ్స్ అక్రమమని నిజమైన అర్హులైన వారి పేర్లను జి.ఓలో పొందు పరిచి ప్రభుత్వం వేసిన కమిటీల నివేదికలు బహిర్గతం చేసి ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం లేని వారి పేర్లను జి.ఓలో తొలగించాలని వెంటనే ప్రొసీడింగ్స్ రద్దు చేసి కళాశాలలో నిబంధనల ప్రకారం ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి కొత్తగా ప్రొసీడింగ్స్ ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యను ఆర్.జె.డి, ఉన్నత విద్యాశాఖ, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరి స్పందించి తగు చర్యలు తీసుకో వాలని లేని పక్షంలో చట్ట పరంగా న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మురళి, పునీత్, ఉత్తన్న, ప్రభాకర్, సురేష్ యాదవ్, కిరణ్ కుమార్, గంగరాజు, మాధవ్, నరసింహ, శివ, హరి లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన మేడా రాఘునాథ రెడ్డి



రాజంపేట.ఫిబ్రవరి.8 (తరణం ప్రతినిధి) ప్రముఖ పారిశ్రామికవేత్త రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి సోదరుడు మేడా రఘునాథ రెడ్డి మిగిలిన ఎంపీ అభ్యర్థులతో కలిసి గురువారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందించి వైసీపీ అధిష్టానం తనను రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకం వమ్ము చేయకుండా పార్టీకి సేవ చేస్తామన్నారు.

# ఘనంగా గోమాత దహన సంస్కారాలు



రాజంపేట.ఫిబ్రవరి.8 (తరణం ప్రతినిధి)రాజంపేట మండల పరిధిలోని డిబిఎన్ పల్లె లో గురువారం ఈశ్వరయ్య కు చెందిన గోమాత మృతి చెందింది. వైసిపి నాయకులు రెడ్డి మాసి రమేష్ నాయుడుకు సమాచారం ఇవ్వగా ఆయన కూచివారిపల్లి పంచాయతీ కార్యదర్శి సహకారంతో దహన సంస్కారాలకు జెసిబీ ఏర్పాటు చేయడంతో గోమాత యజమాని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గోమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఘనంగా దహన సంస్కారాలు నిర్వహించారు.

# "యాత్ర-2" చిత్రానికి పోటెత్తిన దక్షిణ వైసీపీ నేతలు

## జగనన్న యదార్ధ సన్నివేశాలు చూస్తూ
## జై జగన్ అంటూ నినాదాలు
## 600మంది దక్షిణ వైసిపి కుటుంబానికి
## గోకుల్ థియేటర్లో ఉచిత టికెట్స్
## అవకాశం కల్పించిన దక్షిణ ఎమ్మెల్యే
## వాసుపల్లికి కృతజ్ఞతలు తెలిపిన నేతలు



(విశాఖపట్నం.ఫిబ్రవరి08, తరణం ప్రతినిధి)ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యదార్ధ గాధను తెరకెక్కించిన యాత్ర 2 సినిమాను దక్షిణ నియోజకవర్గ వైసిపి కుటుంబానికి చూసేలా అవకాశం కల్పించిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కి ఆ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. 34 వార్డులో గోకుల్ థియేటర్ లో ప్రదర్శింపబడిన యాత్ర-2 చిత్రానికి దక్షిణ నియోజకవర్గం వైసీపీ కార్యకర్తలు సుమారు 600 మందికి ఎమ్మెల్యే వాసుపల్లి సినిమా టికెట్లు అందజేశారు. ఉదయం 10:45 గంటలకు ప్రదర్శించే మార్నింగ్ షో ఆటకు వచ్చిన దక్షిణ నియోజకవర్గ వైసిపి కార్పొరేటర్లు, కార్యకర్తలు సీనియర్ నాయకులు,జై జగన్ జై వాసుపల్లి అంటూ జేజేలు పలికారు. చిత్రం చూసినా అనంతరం వారు మాట్లాడుతూ సినిమాలో సన్నివేశాలు తమ జగనన్న యదార్ధ ఘటనలు కళ్ళకు కట్టినట్టు చూపించారని అన్నారు.ప్రజల మనిషిగా ప్రజల గుండెల్లో తండ్రికి మించిన తనయుడిగా స్థిరస్థాయిగా ఉండిపోతారన్నారు.రక్తంలోనే దమ్ము ధైర్యం ఉన్న నాయకుడు తమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వారు కొనియాడారు.అదే ఆశయంతో తమ దక్షిణ నియోజకవర్గంలో కార్యకర్తలను నాయకులు అందరిని ఏకతాటిపై నడిపిస్తూ తమకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పండగ ఏదైనా తన కుటుంబంతో పాటు దక్షిణ నియోజకవర్గ వైసిపి కుటుంబంతో పాలుపంచుకుంటున్న మా ఎమ్మెల్యే గణేష్ కుమార్ ను మళ్లీ 2024లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 175 నియోజకవర్గాల్లో తమ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా నిలుస్తూ బహుమతిగా అందజేస్తామని ముక్తకంఠంతో వైసిపి దక్షిణ నియోజకవర్గ నాయకులు తెలియజేశారు. సినిమా తిలకించే కార్యకర్తలు అందరికీ సమోసాలు ఫ్రూటి అందజేశారు,ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ మరియు జిల్లా సీనియర్ నాయకులు,ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సేకరణలో కోటి రూపాయల పరిహారానికి కన్నం

## ఆర్డిఓ తాజా నివేదికలో వెలుగులోకి వచ్చిన స్వాహా పర్వం
## వ్యవహారంలో పోరుమామిళ్ల సర్వేయర్ విఆర్ఓ కీలక పాత్ర
## క్రిమినల్ కేసుకు సిఫారసు చేసిన చర్యలు శూన్యం
## బద్వేలు మైదుకూరు జాతీయ రహదారిలో ఈ వ్యవహారం
## ఆధార్ కార్డు మార్పులు దోచుకోబోయి...... దొరికిపోయి !






బద్వేలు ఫిబ్రవరి 8 తరణం ప్రతినిధిబద్వేలు - మైదుకూరు నియోజకవర్గాల మీదుగా చేపట్టిన బెంగళూరు - కృష్ణపట్నం జాతీయ రహదారి నిర్మాణ పనులు అధికార వైసిపి పార్టీలో కొందరు నేతలకు రెవెన్యూ అధికారులకు వరంగా మారాయి ప్రభుత్వ ప్రైవేటు భూములు ద్వారా అక్రమంగా పరిహారం పొందడానికి సాక్ష్యంగా ఒక కేసు సాక్షాదారులతో సహా వెలుగు చూసింది దీని వెనుక అధికార పార్టీ నేతల కను సన్నాల్లో పనిచేసే పోరుమామిళ్ల మండల డిప్యూటీ సర్వేయర్ ఉస్మాన్ జానీ అక్రమానికి పాల్పడినట్లు నివేదిక తేల్చింది ఉద్దేశపూర్వకంగా రంగసముద్రం రెవెన్యూవిఆర్ఓ గా పనిచేసిన రామలక్ష్మమ్మ తప్పుడు రికార్డులు అందించినట్లు అభియోగాలు మోపారు దీన్ని బట్టి చూస్తే రెండు నియోజకవర్గాల్లో భారీగానే అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది జాతీయ రహదారి 67 లో మైదుకూరు కందుకూరు మార్గం విస్తరణ పనులు చేపట్టారు ఇందుకోసం భూ సేకరణ చేపట్టి యజమానులకు పరిహారం చెల్లింపుల ప్రక్రియ ప్రారంభమైంది. బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామంలో సర్వేనెంబర్1185/1 కింద 4.16 ఎకరాల భూమి ఉంది ఈ భూమి సేకరణ తలపెట్టారు ఈ భూమికి చంద్రశేఖర్ రెడ్డి షేక్ హుస్సేన్ పీరా షేక్ బేగం మల్లికార్జున్ రెడ్డి యజమానులుగా ఉన్నారు వీరంతా రామయ్య భార్య ఏరి గుర్రమ్మ ద్వారా 1989 లో కొనుగోలు చేశారు భూముల సేకరణలో భాగంగా సదరు భూమికి కోటి రూపాయల వరకు పరిహారం చెల్లించవలసి ఉంది ఈ మొత్తం పై అధికార పార్టీకి చెందిన ఒక నేతకు మండల డిప్యూటీ సర్వేయర్ వీఆర్వో కన్ను పడింది పొందిన పరిహారం పంచుకోవడానికి ఎత్తుగడ వేశారు ఇందులో భాగంగా ఆ నేత అత్త ఈరీ థెరిషెమ్మ! కేరాఫ్ రామయ్య గా ఆధార్ కార్డులో మార్పులు చేశారు సాధారణంగా ఆధార్ కార్డులో అలియాస్ అనే పదానికి చోటు లేదు ఫోర్జరీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వగా అధికారులు అనుమతి ఇచ్చారు సర్వేర్ అనుభవ పత్రము స్టిచ్ తో సహా తెరిసమ్మ అందజేశారు జరిగిన అన్యాయంపై బాధితులు నలుగురు స్పందనలో ఫిర్యాదు చేశారు దీనిపై బద్వేలు ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ప్రత్యేకంగా రెవెన్యూ అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి భూములు సేకరణ ద్వారా అక్రమాలకు పాల్పడి పరిహారాన్ని వాటాల రూపంలో పంచుకోవాలనే ప్రయత్నాలు జరిగినట్లు విచారణ నివేదికలో పేర్కొన్నారు విచారణ నివేదికను పరిశీలించిన ఆర్డిఓ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తయారుచేసిన విజయ్ కుమార్ అతని భార్య స్వర్ణలత అత్త తెరిసమ్మ క్రిమినల్ కేసు నమోదు చేయాలని తప్పుడు ఆధార్ కార్డు జారీచేసిన కేంద్రాన్ని మూసి వేయించి కేసు నమోదు చేయాలని ఆదేశించారు డిప్యూటీ సర్వేయర్ విఆర్ఓ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పోరుమామిళ్ల మండల తాసిల్దార్ను ఆదేశించారు ఇదే నివేదికలో సిమెంట్ ఇటుకల తయారీ కోసం అక్రమంగా విద్యుత్ సర్వీసు తీసుకున్నారని నిరభ్యంతర పత్రంలో సర్వేనెంబర్ 1185/1 పొలాన్ని మోసపూరితంగా చేర్చారని ఇటుకల యూనిట్ లైసెన్స్ కూడా తారుమారు చేసినట్లు చేసినట్లు ఆ నివేదిక లో ఉన్నాయి ఈ వ్యవహారానికి సంబంధించి 25 పేజీల నివేదిక బయట వెలుగులోకి రావడంతో ఇంకా ఇలాంటి అక్రమాలు ఎన్ని జరిగా యోన

నీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి భూముల సేకరణ చేపట్టిన పొలాల్లో బోరు బావులు లేకున్నా ఉన్నట్లుగా ఉద్యాన పంటలు లేకున్నా సాగులో ఉన్నట్లుగా చూపించి అక్రమంగా పరిహారం చెల్లించినట్లు తెలిసింది తాజా నివేదికలో మరిన్ని అక్రమాలు వెలుగు చూసి అవకాశం ఉంది

# విద్యుత్ జిల్లా స్ట్రగుల్ కమిటీ మహాధర్నా

## -సి ఐ టి యు.



కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-08-(తరణం విలేఖరి)-విద్యుత్ ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలి కామనురు శ్రీనివాసులురెడ్డి. ఈ రోజు రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా విద్యుత్ కాంట్రాక్టుకార్మికులు, విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ భవన్ ఎదురుగా మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రగుల్ కమిటీ రాష్ట్రచైర్మన్ పి. సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి వి సుబ్బి రెడ్డి, కామనురు శ్రీనివాసులురెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రసంగిస్తూ విద్యుత్ సంస్థలో ఖాళీగాఉన్న పోస్టులు కాంట్రాక్టు కార్మికులతోనే భర్తీచేయాలని, ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించేందుకు వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు. కాంటాక్ట్ కార్మికుల నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీమేరకు కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిస్కంఅధ్యక్షులు యన్.శివశంకర్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల, కాంటాక్ట్ కార్మికులసమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం, ప్రభుత్వం పూర్తిగా వైపల్యంచెందాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి వందల్లో కార్మికులు ఉద్యోగులు పాల్గొని పెద్దఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్రఉపాధ్యక్షులు బి.నాయబ్ రసూల్, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యుత్ ఉద్యోగులు పెద్దఎత్తున ఉద్యమాలకు సిద్ధంకావాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగ సుబ్బయ్య, శ్రీహరి, డివిజన్ నాయకులు, మైదుకూరు డివిజన్ నాయకులు రామ్మోహన్, నాగమల్లయ్య, రాజంపేట డివిజన్ నాయకులు ఎరికల్ రెడ్డి, డివిజన్ నాయకులు ఏవి రమణ, అమర్నాథ్ రెడ్డి, సుబ్రమణ్యం రాజు.

09.02_Thur-Tharanam 1-8.qxd 2/8/2024 7:55 PM Page 5



# నవజాత శిశువు కు 10 వేల సహాయం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### అన్ని ఆరోగ్య పథకాలు అందేలా కృషి చేస్తా,





ఖానాపూర్ ఫిబ్రవరి 8(తరణం బ్యూరో) నవజాత శిశువుకు పదివేల నగదు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే బొచ్చు పటేల్ ఆశీస్సులకు అన్ని ఆరోగ్య పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అంబేద్కర్ నగర్ కు చెందిన ఒక నవజాత శిశువు తల్లి మగ్గిడి విజయలక్ష్మి ఎమ్మెల్యే ని కలిసి శిశువు ఆరోగ్య పరిస్థితి వివరించారు సొంతంగా ఆర్థిక సహాయం కూడా అందిస్తామన్నారు అన్న మాట ప్రకారమే గురువారం 10 వెయిలు ఆర్థిక సహాయం అందజేశారు తాను అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ వెళ్లిన స్థానిక కాంగ్రెస్ నాయకులకు డబ్బులు పంపించి ఆ యువతి కి అందజేయ లన్నారు ఈ మేరకు నాయకులు ఆమె ఇంటికి వెళ్లి శిశువును పరామర్శించి డబ్బులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోనికేని దయనంద్,ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,అమనుల్లా ఖాన్,3వ వార్డు కౌన్సిలర్ జన్నారపు శంకర్,కంటం రవి,డీలర్ రాజేందర్,శేషాద్రి, రాజేశ్వర్,షేఖ్ జహీర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మెగా హెల్త్ క్యాంప్, డాక్టర్లను, సిబ్బందిని అభినందించిన సైబరాబాద్ కమీషనర్.

### .అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ లోని అన్ని పోలీస్ స్టేషన్ ల (లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్), వింగ్స్, ఇతర డిపార్ట్మెంట్స్ లో పని చేస్తున్న 1063 హోంగార్డ్ ఆఫీసర్లకు, సంబంధించిన జనవరి 23, 2024 నుండి ఫిబ్రవరి 07, 2024 వరకు మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో మెగా హెల్త్ చెకప్ మెడికల్ క్యాంపును సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని సిటిసి లో నిర్వహించారు. ఈ క్యాంపు ఏర్పాటు చేసిన మెడికవర్ ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ డా.దుర్గేష్ శివని, మెడికవర్ ఆసుపత్రి సిబ్బందిని, సిటిసి డాక్టర్లు సరిత, సుకుమార్, తదితరులను సిపి అవినాష్ మహంతి అభినందించారు.ఈ సందర్భంగా 1022 హోంగార్డు సిబ్బందికి, సీబీపీ, ఎఫ్ బీఎస్, హెచ్ బిఏ1 సి, ఎల్ఎఫ్ టి, లిపిడ్ ప్రొఫైల్, క్రీటిన్, ఈసీజి, 2డి ఈకో టెస్టులు నిర్వహించి కార్డియాలజీ, జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్స్ డాక్టర్ లతో కన్సల్టేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి మాట్లాడుతూ..పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటు డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, అడిషనల్ డీసీపీ రవి చందన్ రెడ్డి, ఏసిచపి హోమ్ గార్డ్స్ కృష్ణ, మెడికవర్ ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ డా.దుర్గేష్ శివ, సైబరాబాద్ సిటిసి డాక్టర్లు సరిత, సుకుమార్, మెడికవర్ ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై జోనల్ కమిషనర్ ఫిర్యాదు..మెట్టు కుమార్ యాదవ్

### తక్షణమే చర్యలు చేపట్టిన ..జోనల్ కమిషనర్

పఠాన్ చేరు, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నిన్న జరిగిన 22వ సర్కిల్ పరిధి కార్పొరేటర్ల సమీక్ష సమావేశంలో పఠాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని దోషం చెరువును కబ్జా చేసి ఎఫ్.టి.ఎల్ పరిధిని ఆనుకొని అక్రమ నిర్మాణాలు జరిగుతున్నాయని, గతంలో ఇలాంటి నిర్మాణాల గురించి ఫిర్యాదు చేసినప్పటికి ఎవరు సరైన చర్యలు చేపట్టలేదని నూతన జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్ కు వీడియో రూపంలో తెలియజేయడం జరిగింది. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణమే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఇరిగేషన్ శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా గురువారం ఇరిగేషన్ శాఖ అధికారులు డీఈ నళిని, పావని, 22వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేష్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీహరీ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి దోషం చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కుల్చి వేశారు. ఈ సందర్భంగా



కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ..చెరువుల ఎఫ్ టి ఎల్ ప్రాంతాలను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని నూతన జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ కు నిన్న జరిగిన కౌన్సిల్ మీటింగ్ లో ఫిర్యాదు చేయగానే వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను అధికారుల సమక్షంలో కూల్చివేయడం జరిగిందని తెలియజేశారు. అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసిన వెంబడే తక్షణ చర్యలు తీసుకున్నందుకు కార్పొరేటర్ జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, ఇరిగేషన్, అధికారులు, సిబ్బంఫై తదితరులు పాల్గొన్నారు.

# తరణం వార్తకు స్పందించి, ఆక్రమణ నిర్మాణాలు తొలగించిన రెవెన్యూ అధికారులు

### ధన్యవాదాలు తెలిపిన..కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గంగారం పెద్ద చెరువు ఆక్రమణ పై జనంకోసం చేసిన ఫిర్యాదు తో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు స్పందించి గురువారం నిర్మాణాన్ని తొలగించారు. ఈ సందర్భంగా జనంకోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుతూ.. అనేక నిర్మాణాలు ఇంకా మిగిలి ఉన్నాయని వాటన్నింటిని తొలగించాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ టీమ్, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ సిబ్బంది మరింత కఠినంగా వ్యవహరించి చెరువులోని ఆక్రమణలను పూర్తిగా తొలగించి పునరుద్ధరించాలని జనం కోసం డిమాండ్ చేస్తున్నది. డబ్బులకు, ప్రజాప్రతినిధుల వత్తిడికి లొంగుతున్న అధికారులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని అనుమతులు ఇవ్వాలని జనం కోసం సూచిస్తున్నది. చెరువులో గతంలో అనుమతి ఇచ్చిన అధికారులను, భవిష్యత్తులో ఇచ్చే అధికారులను జనంకోసం తగిన గుణపాఠం వచ్చేలా వెంటాడుతుందని కసిరెడ్డి భాస్కరరెడ్డి హెచ్చరించారు.

# విద్యుత్ వినియోగదారుల గృహజ్యోతి పథకానికి బిల్లుల అనుసంధాన ప్రక్రియ



ఖానాపూర్ ఫిబ్రవరి 8(తరణం బ్యూరో) ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సుభష్ నగర్ లో వార్డు కౌన్సిలర్ పౌజియ షబ్బీర్ పాషా ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈ తిరుపతి అనుసంధాన ప్రక్రియ ను ప్రారంభించారు ఇందులో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందుటకు గాను పట్టణం లోని విద్యుత్ వినియోగదారులు నేటి నుండి మీ ఇంటి వద్దకు వచ్చు మీటర్ రీడరు (బిల్లు కొట్టేవారికి) మీ యొక్క రేషన్ కార్డు (బియ్యం కార్డు) ఆధార్ కార్డుప్రజపాలనలో తీసుకున్న రసీదు నం.లను చూపించి మీ యొక్క సర్వీస్ నెంబర్ కు అనుసంధానం చేయుటకు సహకరించి ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పక్ష నేత కౌన్సిలర్ రాజురా సత్యం,షబ్బీర్ పాషా, ఏఈ తిరుపతి సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు

# ప్రతి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా, ప్రజలకు అందుబాటులో ఉంటా

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..జగదీష్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్, అయ్యప్ప సొసైటీ కాలనీ అసోసియేషన్ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించి, స్థానికంగా ఉన్న మంజీర నీటి విషయం, డ్రైనేజ సమస్యలపై వారితో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జయచందర్ రెడ్డి, సతీష్, రామకృష్ణ, రాములు, శ్రీధర్ బాబు, జనార్దన్ రావు, కృష్ణ కుమార్, బల్వంత్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర రావు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన - జిల్లా ఎస్పీ

### జానకి షర్మిల



నిర్మల్ ఫిబ్రవరి 8(తరణం బ్యూరో)ఆకస్మికంగా మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కునునిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల గురువారం అందజేసారు. వివరాల్లోకి వెళితే జిల్లా సాయుధ దళా కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యం డి సలీమ్ అనారోగ్యంతో బాధ పడుతూ గత 2023 అక్టోబర్ 21న మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 8 లక్షల రూపాయల చెక్కులను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ సతీమణి నసీం బానూకి అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏ.ఓ యూనుస్, సెక్షన్ సూపరింటెండెంట్ నర్సమ్మ, ఆర్ఐలు సైలేందర్, రాంనిరంజన్, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి విరాసత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బరితెగించిన ప్రేమ ఉన్మాదం నడిరోడ్డుపై ప్రియురాలి దారుణ హత్య

### మృతురాలి వదిన మూడేళ్ల కుర్రాడిపై దాడి



ఖానాపూర్ ఫిబ్రవరి 8(తరణం బ్యూరో) ప్రేమ పేరుతో యువత క్రూరంగా కర్కోటకంగా ఉన్మదానికి పాల్పడుతుంది నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన శెట్ పల్లిఅలేఖ్య అనే యువతీని అదే విదికి చెందిన జుకింది శ్రీకాంత్ శివాజీ నగర్ నడిరోడ్డులో దారుణంగా హత్య చేశాడు అడ్డం వచ్చిన మృతురాలి వదిన ఆమె కుమారుడు మూడేళ్ల బాలుణ్ణి సైతం వదల్లేదు అయితే అక్కడికక్కడే అలేఖ్య మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన ఇద్దరు ఖానాపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఒకే వీధికి చెందిన యువత యువకులు ప్రేమించుకున్నారని అయితే పెద్దలు శ్రీకాంత్ కాకుండా వేరే సంబంధాన్ని కుదుర్చుకున్నారు ఈ విషయం తెలిసిన ప్రియుడు శ్రీకాంత్ తీవ్ర ఉక్రోశంతో తనకు దక్కని ప్రియురాలు ఇతరులకు దక్కకూడదని భావించి ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది గురువారం పెళ్లికి సంబంధించిన బస్సుల గురించి షాపింగ్కు బయలుదేరిన ఋతురాలు అలేఖ్య వదిన జయ మూడేళ్ల పిల్లోడు వెళ్తున్నారు దీన్ని గమనించిన శ్రీకాంత్ గొడ్డలితో దాడి చేశారు మధ్యాహ్నం నడిరోడ్డుపై జరిగిన సంఘటన ప్రాంతాన్ని ఖానాపూర్ సిఐ డి మోహన్ ఎస్సై లింబాద్రి తో పాటు సిబ్బంది పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియజేస్తామని ఖానాపూర్ పోలీసులు తెలిపారు ఈ హత్య సంఘటనతో రెండు కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది

# పాఠశాల కళాశాల ప్రవేశాలకు గడువు పెంపు

### అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి ఆర్ మోహన్ సింగ్

నిర్మల్ ఫిబ్రవరి 8(తరణం బ్యూరో)జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులకు ప్రవేశ గడువును పొడ గించినట్లు అల్పసంఖ్యాకుల వర్గాల సంక్షేమ అధికారి ఆర్ మోహన్ సింగ్ తెలిపారు ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలు ఉపయోగించుకోవాలని తెలిపారు

09.02_Thur-Tharanam 1-8.qxd 2/8/2024 7:55 PM Page 6



# దేవతల గుట్టపై అన్య మతస్తుల దేవాలయాల నిర్మాణాలు అడ్డుకోండి

### హుడా సెక్రటరీకి వినతి పత్రం..బిజెపి నాయకులు



పఠాన్ చేరు, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని హుడా స్థలాన్ని కాపాడాలంటు హుడా సెక్రటరీ చంద్రయ్యకు గురువారం స్థానిక బొల్లారం వాసులు వినతి పత్రన్ని అందచేశారు. ఆ వినతి పత్రంలో మున్సిపల్ పరిధిలో చాలా స్థలం ప్రభుత్వానికి సంబందించిన హుడా సర్వే నెంబర్ లలో

ఉంది. సర్వే నెంబర్ 23, 42, 44, 233, 254, 268, 278, 280, 284, 15 లోని ప్రభుత్వానికి సంబందించిన హుడా స్థలంలో గత కొన్ని రోజుల నుండి అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నారు. ఈ విషయంపై చాలా సార్లు అధికారులకు పిర్యాదు చేసిన అడ్డుకోవాల్సిన అధికారులే వాళ్ళతో చేతులు కలిపి వాళ్లకు మద్దత్తుగా నిలబడి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలం అయ్యారు. ఇదిలా ఉంటే మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 278లో ఉన్న హుడా స్థలంలో కొంత స్థలాన్ని కొన్ని సంవత్సరాల నుండి మా పెద్దలు దేవుళ్ళ గుట్ట అని పిలుస్తారు. అయితే అక్కడ హిందూ దేవాలయలు నిర్మాణం చేపట్టాలని అనే వాళ్ళు. అయితే ఈ మధ్య కాలంలో కొంతమంది క్రైస్తవులు చర్చ్ నిర్మాణం చేపట్టారని, ఈ విషయంపై హుడా అధికారులకు పిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేత జరిపారని, అయితే కూల్చివేత జరిపిన కొన్ని గంటల వ్యవధిలోనే కొంతమంది క్రైస్తవులు అక్కడ సిలువ ఏర్పాటు చేసారు. దేవుళ్ళ గుట్ట అంటే హిందూ దేవాలయలే నిర్మాణం చేపట్టాలని అన్య మతస్తులు దేవాలయలు అక్కడ నిర్మాణం చేపడితే రానున్న రోజుల్లో మతవిబేధాలు వస్తాయని, అది గొడవలకు దారి తీస్తుందని అక్కడ చర్చి నిర్మాణం చేపట్టకుండా చూడాలని కోరుకుంటున్నాము. అలాగే పైన పెర్కున్న హుడా సర్వే నెంబర్ లను పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి, అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చివేత జరిపి రానున్న రోజులలో ప్రజా సౌకర్యనికి స్థలాన్ని కాపాడాల్సిందిగా కోరుకుంటున్నాం అని అధికారులను కోరారు. అనంతరం విహెచ్ పీ ధర్మ ప్రసార కో కన్వీనర్ తెలంగాణ సుభాష్ చందర్ జి, బీజేపీ సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు టీ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ఇప్పటికైనా అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలుకకుండా, హుడా స్థలాన్ని కాపాడాల్సిందిగా కోరారు. అలాగే దేవతల గుట్టపై అక్రమంగా నిర్మాణం చేపట్టిన చర్చిని పూర్తిగా అక్కడినుండి తొలింగించి మత ఘర్షణాలు రాకుండా చేయాలనీ అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం, బీజేపీ సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు వెంకటయ్య, గోపీ, లాలప్ప, లాలయ్య, స్వామి, పందరి, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ని కలిసి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన..జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదరనగర్, వివేకానంద నగర్, అల్విన్ కాలనీ, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తిలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికాలు సిద్ధం చేయాలని జోనల్ కమీషనర్ ని కోరారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో, ఇంచార్జీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చెప్పటడం జరిగుతుందని, శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వర రావు, కూన సత్యం గౌడ్, నల్ల సంజీవ రెడ్డి, నాగేశ్వరరావు, సిందాం శ్రీకాంత్, ఉప్పల విద్యాకల్పనా, ఏకాంత్ గౌడ్, భాషిపాక నాగమణి, యాదగిరి, మరెళ్ల శ్రీనివాస్, బసంత్ రాజ్, శిరీష్ సత్తూర్, అరుణ, ప్రభాకర్, ముకయ్య, వెంకటస్వామి సాగర్, ఆల్వాల భాస్కర్, పరుశురాం, శశి, దుర్గా రావు, వెంకటేష్, కావూరి ప్రసాద్, వెంకన్న,కొఠారి వెంకట్, వెంకన్న, ఏనాథ్, సాదిక్, ప్రభాకర్, దుర్గన్న, రాజు, వసీం, పల్నాటి అశోక్, ఎల్లారెడ్డి, కన్నా రావు, శివ, ఉదయ్ రావు, ఎస్ పి పరుశురాం, రవి, వెంకటేష్, యూసఫ్, లక్ష్మి, శాంసన్, రాజు, స్వాతి, యమున, తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజుల్లో టెర్మినల్ ను పునరుద్ధరించకపోతే ఉద్యమం ఉధృతం

### పోర్టు సీఈఓ జీజే రావుకు స్పష్టం చేసిన అఖిలపక్షం నేతలు





నెల్లూరు ఫిబ్రవరి 8(తరణం బ్యూరో )టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేతృత్వంలో పోర్టు సీఈఓతో భేటీ అయిన బీజేపీ, జనసేన, కాంగ్రెస్, సీపీఐ, ఉద్యోగ సంఘాల నాయకులు కంటైనర్ టెర్మినల్ తరలింపుపై అఖిలపక్ష నేతల ప్రశ్నలకు నీళ్లు నమిలి సమాధానం దాటవేసిన జీజేరావు ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ..సర్వేపల్లి ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరిస్తున్న ఆకురౌడీ పోర్టు రోడ్డులో టోలుగేటు తెరిచి దండకాలు మొదలుపెట్టాడు అది సాకుగా చూపి కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించడం సరికాదు,టెర్మినల్ తరలింపుపై పోర్టు సీఈఓ జీజే రావును ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా నీళ్లు నములుతున్నారు.వెజల్స్ కు సంబంధించి ఫిబ్రవరి నెల షెడ్యూల్ ఇవ్వమంటే వారి నుంచి సమాధానం లేదు,కృష్ణపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం 16 వేల ఎకరాలతో సెజ్ లు ఏర్పాటు చేశారు అవన్నీ ఈ రోజు మూలనపెట్టి, భూములిచ్చిన రైతుల త్యాగాలకు ఫలితం లేకుండా చేసేశారు అందరూ బాగుపడుతారని భూములిస్తే దుమ్ము, ధూళితో కూడిన బల్క్ కార్గోతో ముంచేయడంతో పాటు 10 వేల మంది ఉపాధి తీసేశారు.2014-19 మధ్యకాలంలో అధికార పార్టీ నేతలుగా ఏ రోజూ పోర్టులోకి అడుగుపెట్టలేదు,2019-24 మధ్యకాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడిగానూ పోర్టులోకి రాలేదు ఈ రోజు కృష్ణపట్నం పోర్టు పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఇక్కడికి వచ్చాంప్రపంచంలోనే 12వ ధనవంతుడైన అదానీ సర్వేపల్లి ఆకురౌడీకి భయపడి కంటైనర్ టెర్మినల్ ను మరోచోటుకు తరలించేయడం అన్యాయంకంటైనర్ యార్డు మాత్రం ఐరన్ ఓర్ ను డంప్ చేస్తున్నారు. తమిళనాడు ప్రజలు తిరస్కరించిన డర్టీ కార్గోకు పోర్టును పరిమితం చేయడం దుర్మార్గం,ఈ అన్యాయాన్ని సహించబోము. కంటైనర్ టెర్మినల్ కోసం తాడోపేడో తేల్చుకుంటాం,ఎంతో చరిత్ర కలిగిన కృష్ణపట్నం పోర్టు తరలింపును ఆపే దమ్ము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేకుండాపోయింది.అమర్ రాజానూ తరిమేశారు. పోర్టునూ పంపించేశారు. కియాను పంపించేస్తారు. సీఎం, మంత్రులు మాత్రం ఇక్కడ దోచుకుంటూ సంతోషంగా

ఉంటారు.రాజకీయ వైరుధ్యాలను పక్కన పెట్టి కృష్ణపట్నం పోర్టును కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతాంటీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ కామెంట్స్ కోస్తా, రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటకకు సంబంధించిన కంటైనర్ల ట్రాన్స్ పోర్టు కృష్ణపట్నం పోర్టు ద్వారా జరిగేదికృష్ణపట్నం పోర్టు ప్రైవేటుది కాదు. ప్రభుత్వ రంగంలోని ఈ పోర్టును లీజకు మాత్రమే ఇచ్చివున్నారుదేశంలో 9 పోర్టులు కలిగివున్న అదానీ సంస్థ కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడులోని తమ సొంత పోర్టులకు మార్చేయడం దుర్మార్గంకంటైనర్ టెర్మినల్ తరలింపుతో దీర్ఘకాలిక నష్టాలను ఎదుర్కోబోతున్నాం పైకి టెర్మినల్ ను తరలించబోమని చెబుతున్నప్పటికీ కార్యకలపాలు మొత్తం ఇప్పటికే నిలిపేశారుకృష్ణపట్నం పోర్టును నిర్వీర్యం చేసే కుట్రపై ఐక్య పోరాటం కొనసాగిస్తాం.డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి కామెంట్స్ 1996లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో నాట్కో కంపెనీ పోర్టు నిర్మాణానికి శ్రీకారంచుట్టింది2004లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సోనియాగాంధీ ఆశీస్సులతో రాజశేఖర్ రెడ్డి హయాంలో పోర్టును అద్భుతంగా తీర్చిదిద్దారు క్షల కోట్ల టర్నోవర్ తో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పోర్టును ఇప్పుడు నిర్వీర్యం చేయడం దుర్మార్గపు చర్య నవయుగ కంపెనీ ఎంతో కష్టపడి ఓ రూపుకు తెచ్చిన పోర్టును అదానీ కంపెనీ బలవంతంగా లాగేసుకుందిఇప్పుడు పదివేల మందికి ఉపాధి ఇస్తున్న కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే సీఈఓ జీజే రావు సమాధానం చెప్పలేక దాటవేత వైఖరితో ఉన్నారు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడంతో పాటు ఈ ప్రాంతాన్ని కాలుష్యభరితం చేస్తున్నఅదానీ లాంటి సంస్థలకు ఐక్యంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాంబీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి కామెంట్స్ కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్ తరలింపు అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాంఈ రోజు మేము ఏ అంశం లేవనెత్తినా పోర్టు సీఈఓ జీజేరావు దాటవేత ధోరణిలో ఉన్నారు పోర్టు అభివద్ధికి తాము కట్టుబడివున్నా కంటైనర్ వెజల్స్ ఇక్కడికి రావడం లేదని ఆయన చెప్పుకొస్తున్నారు 10 నుంచి 15 రోజుల్లో కంటైనర్ టెర్మినల్ కు పూర్వవైభవం వచ్చేలా కార్యకలాపాలు చేపట్టకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తాంఏ.ఐ.టి.యు.సి జిల్లా కార్యదర్శి పెనుమల్లి రవిశంకర్ కామెంట్స్కంటైనర్ పోర్టు తరలింపు అంశంపై తెలుగువారందరూ సిగ్గుపడే విధంగా జీజేరావు డిప్లమాటిక్ గా సమాధానం చెబుతున్నారు కంటైనర్ టెర్మినల్ ను కొనసాగించే విషయంలో ఆయన మాటలు నమ్మశక్యంగా లేవు. ధుమ్ము, ధూళి వెదజల్లే డర్టీ కార్గోను కృష్ణపట్నం పోర్టుకు పరిమితం చేసి వేలాది మందికి ఉపాధి ఇచ్చే కంటైనర్ టెర్మినల్ ను తరలించేయడం దుర్మార్గంకృష్ణపట్నం పోర్టు పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటంలో ముందుకు సాగుతాంజనసేన సర్వేపల్లి ఇంచార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు కామెంట్స్

కంటైనర్ టెర్మినల్ ను తన్నితరిమేసి. పది వేల మంది పొట్టగొడుతున్నారు కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్ తరలించబోమని రాతపూర్వకంగా తెలపాలని పట్టుబట్టాంపోర్టు నిర్వాహకులు మొండి వైఖరి వీడకపోతే ఉపాధి కోల్పోయిన వారితో కలిసి ఆమరణదీక్షకు కూర్చునేందుకు సిద్ధంగా ఉన్నాంకార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర,మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రాంమోహన్ రెడ్డి, జన్ని రమణయ్య, శ్రీధర్ రెడ్డి, నాయకులు కొదండయ్య, ఏడుకొండలు, ముని రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కట్ట మైసమ్మ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న.. ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట కైదమ్మ కుంట చెరువు కట్ట పై గల శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం తొమ్మిదవ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, వేణు, కృష్ణ యాదవ్, శంకర్ యాదవ్, జితేందర్, యాదగిరి, సుజిత్, తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం

### అందజేసిన..కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పఠాన్ చేరు, ఫిబ్రవరి 08 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం హెచ్ఎమ్ డబ్ల్యు ఎస్, ఎస్ బి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డిని గురువారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వారి కార్యాలయంలో కలిసిన సందర్భంగా వారు మాట్లాడుతూ..113వ డివిజన్ పఠాన్ చేరు పరిధిలోని జెపి కాలనీ, శాంతినగర్, గౌతం నగర్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ పున రుద్దీకరించాల్సిన అవసరం చాలా ఉందని అందుకొరకు ఒక కోటీ 15లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మెట్టు కుమార్ యాదవ్ తో పాటు నగేష్, పుష్ప నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫైర్ సర్వీస్ క్రీడల్లో వైఎస్ఆర్ జిల్లాకు 8 పతకాలు..!!



కడప ఫిబ్రవరి 08 (తరణం బ్యూరో)జాతీయ స్థాయి ఫైర్ సర్వీస్ క్రీడల్లో అత్యంత ప్రతిభ చూపి రాష్ట్రానికి 20 పతకాలు రాగా.. జిల్లాకు 8 పథకాలు సాదించిన జిల్లా అగ్నిమాపక అధికారులు, సిబ్బందిని జిల్లా అగ్నిమాపక అధికారి ఐ. ధర్మారావు అభినందించారు. గురువారం జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖ కార్యాలయంలో.. జాతీయ స్థాయి ఫైర్ సర్వీస్ క్రీడా పోటీల్లో పాల్గొని, 8 పతకాలను సొంతం చేసుకున్న ఫైర్ అధికారులు, సిబ్బంది జిల్లా అగ్నిమాపక అధికారిని కలిశారు. ఆయన నుండి ప్రశంసలు, అభినదనలను స్వీకరించారు.ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఐదు రోజుల పాటు.. అహ్మదాబాద్ లోని గుజరాత్ యూనివర్సిటీలో జరిగిన 2వ అల్ ఇండియా ఫైర్ సర్వీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఫైర్ సర్వీస్ మీట్ -2024 ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. ఈ క్రీడోత్సవాల్లో రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖ తరపున పాల్గొన్న ఫైర్ అధికారులు, సిబ్బంది విశేష ప్రతిభ కనబర్చి 2 బంగారు పతకాలు, 6 వెండి పతకాలు, 12 కాంస్య పతకాలను సాధించడం రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. అలాగే... జిల్లాకు చెందిన ఎడిఎఫ్ఓ పి.బసిరెడ్డి (కడప), ఫైర్ సిబ్బంది సీ. శ్రీనివాసులు రెడ్డి, ఎం. చిన్ను, ఓ. సంజీవ రెడ్డి టీము 1 బంగారు పతకం, 2 వెండి పతకాలు, 5 కాంస్య పతకాలు సాధించడం జిల్లా గర్వించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో జరిగి మరిన్ని కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ.. జిల్లా ఫైర్ శాఖకు కాకుండా జిల్లా పేరు ప్రఖ్యాతులు జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని వారిని ధర్మారావు ఆకాంక్షించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు.. మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ప్రతిరోజు ఉద్యోగ విధుల్లో ఉద్యోగులు ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతుంటారని.. అందువల్ల ప్రతి ఒక్క ఉద్యోగికి శారీరక వ్యాయామం ఎంతో అవసరం అన్నారు. క్రీడల వల్లనే శారీరక వ్యాయామం అందుతుందన్నారు. ప్రతి ఉద్యోగి వారికి ఇష్టమైన క్రీడను ఎంచుకుని.. క్రీడా పోటీల్లో పాల్గొంటూ మానసిక ఉల్లాసంతో పాటు.. శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

09.02_Thur-Tharanam 1-8.qxd 2/8/2024 7:55 PM Page 7



# పాఠశాల ఆకస్మిక తనిఖీ



ఒంటిమిట్ట ఫిబ్రవరి 8 తరణం విలేఖరిఒంటిమిట్ట మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఒంటిమిట్ట ఎంఈఓ తనిఖీ నిర్వహించారు. ఆయన పాఠశాలలోని అధికారులను పరిశీలించారు. విద్యార్థుల చతుర్విధ ప్రక్రియలను పరిశీలించారు. టీచర్ డైరీ, లెసన్ ప్లాన్లను పరిశీలించారు.మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలను అందజేశారు.

ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, హరినాద్ రెడ్డి, సి ఆర్ పి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# యువతను పునరుద్ధరించడం" పాన్ ఇండియా ప్రచారం"






కడప, ఫిబ్రవరి 8 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్ "పాన్ఇండియా ప్రచారం - యువతను పునరుద్ధరించడం: జైళ్లలో

ఉన్న బాలనేరస్థులను గుర్తించడం మరియు న్యాయ సహాయం అందించడం కోసం పాన్ ఇండియా ప్రచారం -2024" మొదలగు అంశాలపై పులివెందులసబ్ జైలులను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైళ్లలో ఉన్న బాల నేరస్తులను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య

ఉద్దేశము అని అన్నారు. ఈ పాన్ ఇండియా ప్రచారం -2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలుల నందు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సబ్ జైల్ సూపరిండెంటు, పానెల్ న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్డన్ సెర్చ్ పేరుతో దళిత గిరిజన వెనుకబడిన కాలనీలపై పోలీసుల దాడులు తగవు.

### బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్.



మదనపల్లె ఫిబ్రవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) కార్డన్ సెర్చ్ పేరుతో మదనపల్లి పట్టణంలోని గాంధీపురం మరియు ఇతర దళిత,గిరిజన, వెనుకబడిన కాలనీలపై పోలీసుల దాడులు తగవని బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ అన్నారు. బుధవారం గాంధీపురం కాలనీలోకి పోలీసులు వచ్చి కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో ఇళ్లకు తలుపులు కొట్టి అక్కడ ఉన్న వాహనాలను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. పోలీసులు విధి నిర్వహణ లో భాగంగా రాజ్యాంగ బద్ధంగా చేసే ఏ కార్యక్రమాన్ని అయినా మేము స్వాగతిస్తామని అలాగని కావాలని పని కట్టుకొని కేవలం ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలనే టార్గెట్ చేస్తూ చేసే కార్డన్ అండ్ సెర్చ్ కి తాము వ్యతిరేకమని తెలియ జేశారు. గాంధీపురం, కుమారపురం, నక్కలదిన్నె తాండ, చంద్ర కాలనీ, బాబు కాలనీల్లో కూలీ చేసుకునే వారు బడుగు బలహీన వర్గాలు ఉంటారు కనుక అక్కడ కార్డన్ అండ్ సెర్చ్ చేస్తే కోట్లాది రూపాయలు డబ్బు గాని విదేశీ మద్యం గాని దొరకవని, నిజంగా విదేశీ మద్యము కోట్లాది రూపాయల డబ్బులు బంగారు అక్రమ నిలువలు వస్తువులు దొరకాలంటే అప్పారావు వీధి, ఎన్జిఓ కాలనీ, రెడ్డప్ప నాయుడు కాలనీ, పి అండ్ టి కాలనీ, సొసైటీ కాలనీల్లో కార్డన్ అండ్ సెర్చ్ చేస్తే దొరుకు తాయి తప్ప పేదలు ఉండే ఇలాంటి కాలనీలో కాదని నిజంగా వాళ్లకు దమ్ము ధైర్యం ఉంటే పై కాలనీలలో వెళ్లి వాళ్ళ తలుపులు తట్టి వాళ్ళింట్లో ఉన్నటువంటి వస్తువులు డబ్బులు తీసుకొచ్చి సీజ్ చేయాలని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలకు వచ్చి తలుపులు తట్టి మా మహిళలను భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నాలు చేయవద్దన్నారు. అగ్రకులాల కాలనీలకు వెళ్లి కనీసం వాళ్ళ తలుపుతట్టే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మరియు గాంధీపురం ప్రజలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీమేరకు మధ్యాహ్నభోజన కార్మికులకు 10వేలు ఇవ్వాలి

### -మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై

### కడప డీఈవో అనురాధ వినతిపత్రం.




-ఏఐటీయూసీ కడప జిల్లా కార్యదర్శి ఉద్దె మద్దిలేటి, ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా అధ్యక్షురాలు కామాక్షమ్మ డిమాండ్.

కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి -08-(తరణం విలేఖరి)-గురువారం కడపనగరంలో ఎ పి మధ్యాహ్న భోజన కార్మికసంఘం ఏఐటీయూసీ అనుబంధం కడపజిల్లా సమితి ఆధ్వర్యంలో డీఈఓ అనురాధ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఉద్దె మద్దిలేటి, ఎ పి మధ్యాహ్న భోజన కార్మికసంఘం ఏఐటీయూసీ అనుబంధం కడపజిల్లా అధ్యక్షురాలు కామాక్షమ్మ మాట్లాడుతూ. గత 20సం.ల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గ్రామీణప్రాంతాల పేదవిద్యార్థులకు కేంద్రప్రభుత్వం స్కీముల్లో భాగంగా మధ్యాహ్నభోజనంవండి పిల్లలకుపెట్టే కార్యక్రమం 2003 నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించినప్పటినుండి అన్నం వండి విద్యార్థులకు పెడుతున్నామని తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వారిని స్కీము వర్కర్లుగానే పనిచేయించుకొంటున్నారే తప్ప కనీసం కార్మికులుగాకూడా గుర్తించడంలేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పిల్లలకుపెట్టే ఆహారంలో (మెనూ) మార్పులు చేస్తుంటారు. మార్చినపుడల్లా కార్మికులపై విపరీతంగా ఖర్చు పెరుగుతుంది. దీనిపై యూనియన్లు పోరాటంరూపంలో అడిగితే పైసలరూపంలో పెంచుతున్నారేతప్ప రూపాయి రూపంలో ఈ 20సం.లలో పెంచడం ఎప్పుడూ జరగలేదని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు మన రాష్ట్రప్రభుత్వం 2023 నుండి ఉదయంపూట విద్యార్థులకు రాగిజావ ప్రకటించింది. దీనికి ప్రత్యేకంగా డబ్బులు ఇస్తామనిచెప్పిన ప్రభుత్వం ఇప్పటికీఇవ్వకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని తెలిపారు. మరియు కార్మికులకుఇచ్చే గౌరవవేతనంకూడా నెలకు ఏ ప్రభుత్వ కార్యాలయంలో ఈజీతం ఏరాష్ట్రంకూడా అమలు చేయుటలేదన్నారు. 2006లో ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం ఉన్నప్పుడు వై.యస్. రాజశేఖరరెడ్డి రూ.1000/-లు గౌరవ వేతనం అదికూడా 60:40 నిష్పత్తి ప్రకారం ప్రకటించారని,తరువాత 2018 ఫిబ్రవరి 4వ తేదీ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనయూనియన్ ఛలో విజయవాడ పిలుపులో భాగంగా ధర్నాచౌక్ లో ధర్నాచేసే సమయంలో రూ.1000/- ల నుండి రూ.3,000/-లు జీతాన్ని పెంచారన్నారు. అప్పటి నుండి పిల్లలకు ఇప్పటివరకు మూడుసార్లు మెనూ పెంచారని,మధ్యాహ్న భోజనకార్మికుల వేతనాలుమాత్రం పెంచలేదన్నారు.ఇప్పటికైనా జగనన్నమాట ఇచ్చినమేరకు రాష్ట్రప్రభుత్వం మధ్యాహ్న భోజనకార్మికులకు 10 వేలు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ పి మధ్యాహ్నభోజన కార్మికసంఘం ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేరీ, జిల్లా సహాయ కార్యదర్శి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బలమైన శక్తిగా భారతీయ జనతా పార్టీ.

### బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ.





మదనపల్లె ఫిబ్రవరి 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఏపీలో బలమైన రాజకీయ శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతోందని, త్వరలో జరుగబోవు ఎన్నికల్లో ఫలితాలను శాసిస్తుందని బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె పట్టణం, సొసైటీ కాలనీలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవత రించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఐఐటి, ఐఐఎం జాతీయ సంస్థలను మంజూరు చేసిన ఘనత బిజెపీదేనన్నారు. గ్రామీణ సడక్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి తదితర పథకాలను అమల చేసి ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడు తున్నామన్నారు. ముద్ర రుణాలను రూ.1 లక్ష నుండి రూ.10 లక్షల వరకు అందజేసి ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడు తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాలు అధ్వానంగా తయారయ్యాయని, అధికార వైకాపా, ప్రతిపక్ష టీడీపీ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోంటూ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశాన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నివర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలలో ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేశారన్నారు. బిజెపి ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే ఎన్నికలకు బిజెపి సమాయత్తమవుతోందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వినోద్ యాదవ్, నవనీత్ రెడ్డి, మాదాసి లోకేష్, సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్ చంద్, వీరకుమార్ నాయుడు, ఆకుల కృష్ణమూర్తి, భగవాన్, జర్మన్ రాజు, వసంత కుమార్, బండి ఆనంద్, పూల నాగరాజు, బండి భాను ప్రకాష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్రపర్యటనలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు




కడప, చిన్న చౌక్ ఫిబ్రవరి-08-( తరణం విలేఖరి)- పాఠ్యప్రణాళికలో భాగంగా ఆర్ట్స్ కళాశాల బాటని విభాగానికి చెందిన విద్యార్థులు యోగివేమన యూనివర్సిటీ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం జరిగింది. ప్రకృతిలో విద్యను అభ్యసించడంవల్ల విద్యార్థుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ తెలియజేశారు. ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి బొటానికల్ గార్డెన్ లోని ఎన్నో అరుదైన మొక్కలు, అంతరించిపోయే మొక్కలు ఆయుర్వేద మొక్కలగురించి వివరించడం జరిగింది. ఇందులో భాగంగా బోటనీ విభాగాధిపతి రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, శివరామకృష్ణ, నాగేంద్ర మరియు సునీల్ పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ జిల్లా స్ట్రగుల్ కమిటీ మహాధర్నా

### విద్యుత్ ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలి .

### కామనురు శ్రీనివాసులురెడ్డి

కడప ఫిబ్రవరి 8 (తరణం విలేకరి) రాష్ట్ర కమిటి పిలుపు లో భాగంగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు విద్యుత్ ఉద్యోగులు గురువారం విద్యుత్ భవన్ ఎదురుగా మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పి. సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి,వి సుబ్బి రెడ్డి, కామనురు శ్రీనివాసులురెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసంగిస్తూ విద్యుత్ సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులు కాంట్రాక్టు కార్మికులతోనే భర్తీ చేయాలని, ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించేందుకు వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు. కాంటాక్ట్ కార్మికుల నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ మేరకు కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిస్కాం అధ్యక్షులు యన్.శివశంకర్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి వందల్లో కార్మికులు ఉద్యోగులు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నాయబ్ రసూల్, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యుత్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగ సుబ్బయ్య శ్రీహరి డివిజన్ నాయకులు మైదుకూరు డివిజన్ నాయకులు రామ్మోహన్ నాగమల్లయ్య రాజంపేట డివిజన్ నాయకులు ఇరికల్ రెడ్డి డివిజన్ నాయకులు ఏవి రమణ అమర్నాథ్ రెడ్డి సుబ్రమణ్యం రాజు

09.02_Thur-Tharanam 1-8.qxd 2/8/2024 7:55 PM Page 8



# పదవ తరగతి విద్యార్థులు పరీక్షల భయాన్ని విడనాడండి.

**కృషి, పట్టుదల ,తపన ఉన్నత శిఖరాలకు సోపానాలు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడడానికి మార్కులే ప్రామాణికం కాదు చదువుతోపాటు**

**ఆటలు, పాటలు, మాటలు కూడా ముఖ్యమే.**

**జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి.**



కడప ఫిబ్రవరి 8 (తరణం విలేఖరి)గురువారం కడప నగరంలోని జయనగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులతో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి సమావేశమై నేటి విద్యార్థులు రేపటి భావితర పౌరులుగా సమాజ నిర్దేశకులుగా ఉన్నత స్థానాన్ని అధిరోహించడానికి చదువుతోపాటు సంస్కారం మరియు ఆటలు ,పాటలు, మాటలలో మంచి నైపుణ్యం పొందాలని అదేవిధంగా రానున్న పబ్లిక్ పరీక్షలలో పరీక్షల ఫోబియాను వదిలిపెట్టి మంచి మార్కుల కోసం ప్రయత్నం చేయాలని విద్యార్థులును ఉద్దేశించి తెలిపారు అదే విధంగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని లక్ష్య సాధన కోసం ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏది లేదని సాధించడానికి వ్యక్తిత్వాన్ని మరియు మనస్తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు.కుటుంబాలలో పేదరికం పోవాలన్నా సమాజ పురోగతి చెందాలన్నా విద్యార్థులకు సమాజంలో గౌరవం ,గుర్తింపు తగ్గాలన్న చదువే మార్గమని చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని విద్యార్థులును ఉద్దేశించి తెలిపారు. అదే విధంగా ప్రతి విద్యార్థి చదివే క్రమంలో వారి పేదరికం మరియు సమాజాన్ని తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి ఉన్నత స్థానం చేరుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి మరియు ఉపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత.. నిష్పక్షపాత ఎన్నికలకు కలిసి పని చేద్దాం

**కొత్త జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలకు అందరి సహకారం ఉండాలి**

**కంప్లైంట్స్ ఏమైనా ఉంటే వ్రాతపూర్వకంగా ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**



అన్నమయ్య ఫిబ్రవరి 8( తరణం బ్యూరో)నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికలకు కలిసి పనిచేద్దామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ అంశంపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కొత్త జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలకు అందరి సహకారం ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను నిబంధనలను తూచా పాటించి నిష్పక్షపాత పారదర్శకంగా ఎన్నికల నిర్వహించడంలో కలిసి ముందుకు సాగుదాం అన్నారు. గత అక్టోబర్లో ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించినప్పుడు జిల్లాలో 13,58,165 మంది ఓటర్లు ఉన్నారు. ఏడాది జనవరి 22న తుది జాబితాను ప్రచురించినప్పుడు 14,02,808 మంది ఓటర్లు నమోదు కావడం జరిగింది. ఇందులో 3.18 శాతం పెరిగి 82,952 మంది అదనంగా నమోదు కాగా 38, 309 మందిని తొలగించడం జరిగిందన్నారు. తుది ఓటర్ జాబితా ప్రచురణ అనంతరం సుమారు 16 వేల దరఖాస్తులు వచ్చాయని... వాటన్నింటినీ త్వరగా పరిశీలన పూర్తి చేసి పరిష్కరించాలని నియోజకవర్గ ఈఆర్వోలను ఆదేశించడం జరిగిందన్నారు. చేర్పులు, తొలగింపులు, సవరణలతో ఓటరు జాబితాను స్వచ్ఛీకరించడంలో జిల్లా యంత్రాంగం మొత్తం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలి. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను దృష్టికి తీసుకురండి. సత్యమైన, వాస్తవ సమాచారంతో ఏవైనా కంప్లైంట్స్ ఉంటే వ్రాతపూర్వకంగా ఇవ్వండి. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను కూడా రాతపూర్వకంగా అందజేయాలని రాజకీయ పార్టీలను కలెక్టర్ కోరారు. సమస్యాత్మక కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్, అదనపు బలగాలు ఉంటాయి. ఈసారి ప్రతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో జరిగే పోలింగ్ సరళిని సీసీ కెమెరా వెబ్ కాస్టింగ్ విధానంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్వయంగా పర్యవేక్షణ చేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇంకా ఓటర్లుగా నమోదు కాని వారు, 18-19 సంవత్సరాల యువత ఫామ్ 6 లో ఓటరు నమోదుకు నేరుగా లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా తుది జాబితా ప్రచురణ అనంతరం ఒకే ప్రాంతం నుంచి ఎక్కువ తొలగింపులు వస్తున్నాయని, ఒకే వ్యక్తి పేరుతో రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, అలాగే డూప్లికేట్, డబుల్ ఓట్లు ఉన్నాయని వాటన్నిటిని సరి చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. అలాంటి వాటిపై స్పష్టమైన ఆధారాలతో రాత మూలకంగా అందజేస్తే శతస్థాయిలో పరిశీలించి వాటిని సరి చేయడానికి తప్పనిసరిగా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు వెలిబుచ్చిన సందేహాలకు కలెక్టరు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, మోహన్ రావు, హరిప్రసాద్, ఈఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలపై 16న సమ్మెను జయప్రదం చేయండి

**-రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికసంఘాల నాయకులపిలుపు.**




కడప, చిన్నచౌకు, ఫిబ్రవరి-08- (తరణం విలేఖరి)- ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న ప్రజావ్యతిరేక కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కడపజిల్లా వ్యాప్తంగా జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష, కార్మిక, రైతు, వ్యవసాయకార్మిక సంఘాల జిల్లాకార్యదర్శులు జి చంద్రశేఖర్, నాగసుబ్బారెడ్డి, మనోహర్, దస్తగిరిరెడ్డి, అన్వేష్ లు ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం కడపనగరంలోని సిఐటియు జిల్లాకార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ 2014 లో కేంద్రంలో అధికారంలోకివచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం ఇచ్చినహామీలు అమలుపరచకుండా కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని వారు ధ్వజమెత్తారు. ఒకవైపున పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేసి, ప్రజలనెత్తిన భారాలు వేయడమేగాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యంచేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపన్నిందన్నారు. అందులో భాగంగానే దేశసంపదను అంబానీ, అదాని వంటి కార్పోరేట్ శక్తులకు కారుచౌకగా దోచిపెడుతున్నదని వారు విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పించిన నరేంద్ర మోడీ రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికుల హక్కులను కాలరాశారని వారు మండిపడ్డారు. అదాని, అంబానీలను కుబేరులనుచేసి, రైతులను, వ్యవసాయ కార్మికులను అప్పులపాలు చేశారని వారు విమర్శించారు. అంతేకాకుండా వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసేందుకే మూడు నల్లచట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చారన్నారు. అంతేకాకుండా భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని వారు తెలిపారు. నిరంకుశ పరిపాలనసాగిస్తున్న కేంద్ర బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా అన్ని వర్గాలప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దించేందుకు అన్నివర్గాల ప్రజలు ఏకంఅవ్వాలని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సీ టు 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టంచేయాలని, కేరళరాష్ట్ర విధానాన్ని అమలు చేయాలని అన్నారు. రైతుల రుణాలు మాఫీచేసేందుకు రుణఉపశమన చట్టాన్నిచేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిహామీకి కేంద్ర బడ్జెట్లో 2 లక్షలకోట్లు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీలకు పనిదినాలు 200కు పెంచి, వేతనం 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్ మస్టర్ విధానాన్ని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు, తుఫాన్ నష్టపరిహారాలను ఇన్పుట్ సబ్సిడీలను రైతులకు వెంటనే ఇవ్వాలని, రైతులందరికీ పంటల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాగులో ఉన్న కౌలురైతులకే నష్టపరిహారాలు, బీమా సౌకర్యం ఇవ్వాలన్నారు. అంతేకాకుండా విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహరించి, స్మార్ట్ మీటర్లు బిగించేవిధానాన్ని నిలుపుదల చేయాలన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త పారిశ్రామికసమ్మె, గ్రామీణప్రాంత బంద్ జయప్రదంకోసం జిల్లాలో అన్నినియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, మెడికల్ రిప్రజెంటివ్ యూనియన్ జిల్లాకార్యదర్శి రామాంజనేయులు రెడ్డి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, ఎల్ఐసి యూనియన్ డివిజన్ కార్యదర్శి రఘునాథరెడ్డి, అవధానం శ్రీనివాసులు, ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి సుంకర రవి తదితరులు పాల్గొన్నారు.

# జయహో బిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు ఏగుట్ట బాబు



అన్నమయ్య ఫిబ్రవరి 8( తరణంబ్యూరో) సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ కదిరి నియోజకవర్గం గాండ్ల పెంట మండలం మరియు ఎన్ పి కుంట మండలం నందు08బిఫిబ్రవరిబి2024 గాండ్లపెంట నందు లి మరియు నంబర్ పూలు కుంట మండలంలో రాష్ట్ర బీసీ అధ్యక్షులు కొల్లులిరవీంద్ర గారి పిలుపుమేరకుబిలి జయహో బిసి సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బీసీలంతా ఏకతాటిపై కొచ్చి రాబోయే ఎలక్షన్ లో కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ని ఎమ్మెల్యే చేసుకొని చంద్రబాబు నాయుడు గారికి కానుక ఇచ్చి మన రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న మన లిచంద్రబాబు నాయుడు నిలిముఖ్యమంత్రి చేసుకున్నాం నామీద ఇంత ఆదరాభిమానం చూపిన నా పాల ఏకరి కుటుంబ సభ్యులు నన్ను ఘనంగా సత్కరించడం జరిగింది కావున సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో హిందూపూర్ పార్లమెంట్ కన్వీనర్ జెన్నే కేశవ నాయుడు గారు, అబ్జర్వర్ వాయిద్ గారు పర్వీన్ తాజ్ గారు కదిరి మనోజ్ కుమార్ నాయుడు గారు సర్పంచ్ శివప్ప నాయుడు, మాజీ జడ్పిటిసి అంజనప్ప నాయుడు ఎన్ పి కుంట మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు కొత్తపల్లి సర్పంచ్ శ్రీరాములు నాయుడు మహేందర్ నాయుడు తూముకుంట రామ్మోహన్ నాయుడు మాజీ సర్పంచ్ భద్రప్ప నాయుడు చలపతి నాయుడు, రాచినేపల్లి బూత్ కన్వీనర్ మద్దే రమణ నాయుడు, %ా% రమేష్ నాయుడు నరసింహ నాయుడు, పాయకట్టు ప్రసాద్ నాయుడు, కోటపల్లి నాగరాజు నాయుడు ఆదినారాయణ నాయుడు, రామాంజులు నాయుడు రమేష్ నాయుడు, సోము శేఖర్ నాయుడు,టీడీపీ నాయకులు గురిగింజ కుంట శ్రీనివాసులు నాయుడు గురిగింజ కుంట రెడ్డి మల్లప్ప నాయుడు గురిగింజకుంట శివకుమార్ నాయుడు రాకేష్ యాదవ్ వేముల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు...

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలను సంసిద్ధం చేయాలి.

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి**






కడప, ఫిబ్రవరి 8 (తరణం బ్యూరో): జిల్లాలోని అన్నింపోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల సంసిద్ధతతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ, మూడవ దశ రీసర్వే, ఇనామ్ %ు% అసైన్డ్ భూములు, పీఆర్ఆర్డీ, ఎన్ఆర్ఈజీఎస్, జల్ జీవన్ మిషన్, పేదలందరికీ ఇల్లు - పట్టాలు - రిజిస్ట్రేషన్, వైద్యఆరోగ్యంకుటుంబ సంక్షేమం, ఎన్నికల సన్నద్ధత, తదితర అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, జేసీ గణేష్ కుమార్, డీఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష పాల్గొన్నారు. సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలను జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలను మరోసారి తనిఖీ చేసి వసతులను సమకూర్చాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సాధారణ భద్రతా ఏర్పాట్లు, సదుపాయాలు సరిగా లేని చోట్ల వెంటనే సంసిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుగా తీసుకెళ్లేందుకు ఆయా శాఖల ద్వారా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడిలు కృష్ణయ్య, యదుభూషన్ రెడ్డి, పీఆర్ ఎస్.ఈ. శ్రీనివాసులు రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. వీరన్న, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఉమామహేశ్వర కుమార్, ఆరోగ్యశ్రీ డిసి డా. బాలాంజనేయులు, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, రెవెన్యూ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.